

షెకీనా చర్చిలో క్రిస్మస్ క్యారల్స్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి నగర పరిధిలోని కనక భూషణ్ లే అవుట్‌లోని షెకీనా చర్చిలో ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ ఈవ్ క్యారల్స్‌లో యువతి యువకులు పాల్గొని క్రిస్మస్ గీతాలు ఆలపించారని సీనియర్ పాస్టర్ అరుల్ అరసు తెలిపారు. ప్రపంచంలోని 200 దేశాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారని, ఏసు చెప్పిన బోధనలు మానవుడిని సన్మార్గంలో నడపడానికన్నారు.

వెంగమాంబ అన్నదానసత్రం విస్తరణ

స్థానిక సమస్యలపై కూటమి నేతలతో..

పూతలపట్టు ఎంఎల్ఎ మురళీమోహన్ వినతి

స్థానికుల సమస్యలు పరిష్కారానికి కృషి

తిరుమలలో స్థానికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్ నాయుడు కూటమి నాయకులు సుగుణమ్మ, నరసింహయాదవ్, ఆర్‌సి మునికృష్ణ, బోర్డు మెంబర్ భానుప్రకాష్‌రెడ్డి సమక్షంలో హామీ ఇచ్చారు. తిరుమలలో అనధికార హాకర్స్ తట్టలను గత వైసిపి హయాంలో అక్రమంగా పెట్టారని, వాటిని తొలగిస్తామని చెప్పారు. నిర్వాసితులకు న్యాయం చేస్తామన్నారు. వివిధ విభాగాల వారీగా వచ్చే ఆదివారం 29న అర్జీల విన్నపం బృందాల వారీగా స్వీకరించనున్నట్లు తెలిపారు. స్థానికులు రామమూర్తి రాయల్, శ్రీధర్‌వర్మ, రాజూయాదవ్, శివషన్ముగం పాల్గొన్నారు.

258 పోస్టుల భర్తీకి బోర్డు గ్రీన్‌సిగ్నల్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమలలో వెంగమాంబ అన్నదాన సత్రం విస్తరణకు నూతన పాలకమండలి కసరత్తు ప్రారంభించింది. ఈ మేరకు కాంట్రాక్టు పోస్టుల భర్తీకి 258 మందిని నియమించేందుకు నోటిఫికేషన్ జారీ చేయనుంది. ప్రభుత్వం నుంచి ఈ మేరకు టిటిడి ర్యాటిఫికేషన్ తీసుకుంది.

తిరుమల వెంగమాంబ అన్నదాన సత్రం భక్తుల విరాళాల ద్వారా ఇచ్చిన 1500 కోట్లు వివిధ జాతీయ బ్యాంకుల్లో డిపాజిట్లు చేశారు. ఏడాదికి 200 కోట్లకు పైగా టిటిడికి వడ్డీ రూపంలో ఆదాయం వస్తోంది. ఏడాదికి అన్నదాన సత్రంలో రెండు పూటలా భోజనానికి, ఇతరత్రా ఖర్చులకు మూడేళ్ల క్రితం 67 కోట్లు వెచ్చించేవారు. ప్రస్తుతం భక్తుల రద్దీ పెరగడంతో ఖర్చు 105 కోట్లుగా ఉంది. వెంగమాంబ అన్నదాన సత్రంలో రెండంతస్తుల్లో ఎనిమిది హాల్స్ ఉన్నాయి. ఒక్కసారిగా హాలులో 15వేల మంది భోజనం చేసే అవకాశం ఉంది. రోజుకు లక్షా 20వేల మంది పైనే భోజనం చేసే సౌకర్యం కలదు. ఎక్కువమంది భోజనానికి వేచి ఉండే పరిస్థితి ఉండడంతో ఈసత్రాన్ని విస్తరించాల్సి ఉంది. ప్రస్తుతం ఉన్న సిబ్బంది 600 మంది చాలని పరిస్థితి. వీరిలోనూ రెగ్యులర్ సిబ్బంది 150 మందే ఉన్నారు. అదనపు సిబ్బందిని భర్తీ చేస్తే కానీ భక్తులు ఇబ్బంది లేకుండా చూసేందుకు వీలుంటుంది. ఈ నేపథ్యంలో మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో 258 మంది కాంట్రాక్టు సిబ్బందిని అన్నదాన సత్రంలో నియమించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

శ్రీవారి భక్తులకు మామిడి జ్యూస్ అందించండి ఎంఎల్ఎ

మామిడి రైతుల ఆర్థిక స్థితి మెరుగుపరిచేందుకు శ్రీవారి భక్తులకు మామిడి జ్యూస్‌ను అందించి ఆదుకోవాలని పూతలపట్టు ఎంఎల్ఎ మురళీమోహన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తిరుమలలో టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్ నాయుడును కలిసి వినతిపత్రం అందించారు. మామిడి రైతులకు మద్దతుగా టిటిడి సహకరించాలని కోరారు. చిత్తూరు జిల్లాలో నాలుగు లక్షల మంది మామిడి రైతుల కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. మామిడి జ్యూస్ పంపిణీ వల్ల రైతులు, కూలీలు, ఫ్యాక్టరీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, ఇది వారందరికీ ఆర్థిక ప్రయోజనం కలిగిస్తుందని తెలిపారు.

అన్నమయ్యా... మన్నించు...!

- శాంతాక్లాజ్ టోపీ వేసింది మతిస్థిమితం లేని వ్యక్తేనా..
- తిరుపతిలో ప్రశాంతతను చెడగొట్టొద్దని హితవు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతిలో ప్రశాంతతకు విఘాతం కలిగించొద్దని, సున్నితమైన ప్రాంతంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా చేయొద్దని ప్రజాస్వామ్య, లౌకికవాదులు హితవు పలికారు. మొన్నటికి మొన్న తిరుమలలో షికారీలపై మతముద్ర వేసి చిరువ్యాపారులను పాపవినాశనం కొండ నుంచి తరిమేశారు. నిన్నటికి నిన్న ఎస్వీయూలో ఓ ప్రొఫెసర్ మత ప్రచారం చేస్తున్నాడని బయట నుంచి వచ్చిన వ్యక్తులు భజరంగ్‌దళ్ పేరుతో దాడికి పాల్పడ్డారు. దాడిచేసిన వారిని హరేరామహరేకృష్ణ ఆధ్వర్యంలో వారిని సత్కరించి మత విద్వేషాన్ని రగిల్చే ప్రయత్నం చేశారు. తాజాగా గుర్తు తెలియని వ్యక్తులు రేడియో స్టేషన్ సమీపంలోని అన్నమయ్య విగ్రహానికి శాంతాక్లాజ్ టోపీ పెట్టి అవమానించారు. ఈ చర్యను లౌకిక ప్రజాస్వామ్యవాదులు ఖండించారు. అయితే శాంతాక్లాజ్ టోపీ అన్నమయ్య విగ్రహానికి పెట్టింది నాగలాపురానికి చెందిన ఓ గుర్తు తెలియని మతిస్థిమితం లేని వ్యక్తని ఎంఆర్‌పల్లి పోలీసులు తేల్చడం గమనార్హం.

విద్వేషాలు రెచ్చగొట్టడం సరి కాదు : సిఐటియు

తిరుపతి కేంద్రంగా మత విద్వేషాలను పెంచడానికి కొన్ని విద్రోహ శక్తులు గత కొంతకాలంగా కుట్ర పన్నాయని, దీని పట్ల ప్రభుత్వ యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రశాంతంగా ఉన్న తిరుపతి నగరంలో మత విద్వేషాలను పెంచడానికి కొంతమంది పథకం ప్రకారం పని చేస్తున్నారని, ఈ కుట్రలను

అన్నమయ్య విగ్రహం ఎదుట దీక్ష

సాగించకుండా ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు చేధించాల్సిన అవసరం ఉందని, తిరుపతి ప్రశాంతతను కాపాడాలన్నారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకోవాలని ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

వైసీపీ ఖండన

అన్నమయ్య విగ్రహానికి జరిగిన అపచారాన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి ఖండించారు. పద్మావతిపురంలో ఆయన నివాసం వద్ద కరుణాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. సనాతన ధర్మం అని చెప్పే పవన్ కళ్యాణ్ స్వామి ఇప్పుడు ఎక్కడున్నారని ప్రశ్నించారు. 32 వేల సంకీర్తనలతో వెంకటేశ్వర స్వామి మనసు గెలుచుకున్న అన్నమయ్య విగ్రహానికి అపచారం జరిగితే కూటమి ప్రభుత్వం ఏం చేస్తోందన్నారు.

విజయ శంకరస్వామి ఉపవాస హరినామ దీక్ష

అన్నమయ్యకు జరిగిన అవమానాన్ని నిరసిస్తూ అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయ శంకరస్వామి అన్నమయ్య విగ్రహం ఎదుట ఉపవాస హరినామ దీక్ష చేపట్టారు. నిందితులను అరెస్టు చేసేంత వరకూ దీక్ష కొనసాగిస్తానన్నారు. అన్నమయ్య విగ్రహ పరిసరాలన్నీ అపరిశుభ్రంగా ఉన్నాయని, టిటిడి ఏమాత్రం పరిశుభ్రత చేపట్టకుండా ఉందన్నారు.

టోపీ పెట్టింది మతిస్థిమితం లేని వ్యక్తి : పోలీసులు

తిరుపతి నగరంలో కలకాలం రేపిన అన్నమయ్య విగ్రహానికి క్రిస్మస్ టోపీ పెట్టింది ఓ మతిస్థిమితం లేని వ్యక్తి అని నిర్ధారణ అయ్యింది. ఘటన స్థలంలోని సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు నాగలాపురం ఎస్సీ కాలనీ చెందిన 75 సంవత్సరాల మతిస్థిమితం లేని వ్యక్తి అని గుర్తించారు. బుధవారం క్రిస్మస్ పండగ కావడంతో మంగళవారం జరిగిన ఘటనతో నగరంలోని క్రిస్మస్ సోదరుల్లో భయాందోళన నెలకొంది. దీనిపై స్పందించిన పోలీసులు కేవలం కొన్ని గంటల వ్యవధిలోని సీసీ కెమెరాలు ద్వారా నిందితులను పట్టుకుని, ఇది యాదృచ్ఛికంగా జరిగిందని వెల్లడించారు.

పేదలకు భూములు పంచండి : సీపీఎం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

అమ్మ చెరువు గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న 150 ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచి పెట్టాలని సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అధికారులను కోరారు. శ్రీకాళహస్తి మండలంలోని ఎంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వందవాసి నాగరాజు రెవెన్యూ సమస్యలపై అధికారులను, కూటమి నేతలను నిలదీశారు. సమస్యలను పరిష్కరించలేని సదస్సుల వల్ల ప్రజా ధనం వథా తప్ప, ప్రయోజనమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2013 నుంచి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో అమ్మ చెరువు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అర్జీలు ఇస్తున్నా పరిష్కారం ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. గ్రామంలోని పేదలకు చేతి నిండా పనీ, భూమి లేక భుక్తి కోసం పట్టణాలకు వలసలు పోతున్నట్లు వాపోయారు. అమ్మ చెరువు గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వే నెం.1లో 150 ఎకరాల ప్రభుత్వ అనాధీన భూమి ఉన్నా పేదలకు ఎందుకు పంచి పెట్టడం లేదని నిలదీశారు. అదేవిధంగా సర్వే నెం.9 నుంచి 11వరకు ఉన్న 7 ఎకరాల్లో స్థానికేతరుల పట్టాలను ప్రభుత్వం రద్దు చేసినా, ఇప్పటికీ ఆ భూములు వారి ఆధీనంలోనే ఉన్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అమ్మ చెరువు పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు రెండేసి ఎకరాల చొప్పున పంపిణీ చేయాలని కోరారు. సీపీఎం నాయకులు శ్రీనివాసులు, ఆదినారాయణ, పెంచలయ్య పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో వినతిపత్రం ఇస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి -దొరవారిసత్రం

జనవరి 10-12 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరపనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాట్లను, నేలపట్టు పక్షుల కేంద్రంలో మంగళవారం సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఫారెస్ట్ అధికారులతో మాట్లాడుతూ ఫ్లెమింగో ఫెస్టివల్ సమయంలో పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. విదేశీ విహంగాలను పర్యాటకులు చెరువు కట్టపై వీక్షించే సమయంలో వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం చెరువు కట్ట పై వెళ్లి పర్యాటకులు పక్షులను వీక్షించే యు పాయింట్లు పరిశీలించారు. ఆర్డీవో తో పాటు నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు, డీఎఫ్ఓ హారిక, డిస్ట్రిక్ టూరిజం ఆఫీసర్ జనార్దన్ రెడ్డి, తాసిల్దార్ శైలకుమారి, నేలపట్టు పక్షుల కేంద్రం ఫారెస్ట్ రేంజర్ సౌజన్య, సీఐ సంగమేశ్వర రావు, ఎస్సై అజయ్ కుమార్, ఎఫ్ ఎస్ ఓ బాలయ్య ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఇసుక అక్రమ రవాణాను ఎటువంటి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, తప్పకుండా చర్యలు ఉంటాయని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. కూటమి హయాంలో పారదర్శకంగా ఇసుక అందేలా, ప్రభుత్వానికి ఇసుక ద్వారా ఎలాంటి ఆదాయం ఆశించకుండా పలు చర్యలు చేపట్టామన్నారు. జనవరి మొదటి వారం నుంచి జిల్లాలో మూడు డీసిల్టేషన్ పాయింట్ల నుండి సుమారు 1,37,686 మెట్రిక్ టన్నుల ఇసుక స్టాక్ యార్డు పాయింట్ల నందు పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, జెసి శుభం బన్సల్‌తో కలిసి నిర్వహించారు. జిల్లాలో పెళ్లకూరు మండలంలో రెండు, మరొకటి కోట మండలం గూడలిలో ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు వచ్చాయన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా గనుల శాఖ అధికారి బాలాజీ నాయక్, గూడూరు ఏడి శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అధికారుల హామీతో ఎస్‌డబ్ల్యుఎఫ్ దీక్ష విరమణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్

అధికారుల హామీతో ఎస్‌డబ్ల్యుఎఫ్ దీక్షలు విరమించింది. ఎపిఎస్ఆర్‌టిసి గూడూరు డిపో కండక్టర్, డ్రైవర్ల అక్రమ సస్పెన్షన్‌ను నిరసిస్తూ ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలేదీక్షలు మంగళవారానికి 21 రోజులకు చేరుకున్నాయి. దీక్షల్లో ఎం.రఘురామయ్య, ఎన్.మురళికృష్ణ, సిహెచ్ రాము, ఎ.శీనయ్య, కె.సుబ్రమణ్యం కూర్చున్నారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలానీ బాష, రీజినల్ కార్యదర్శి ఎ.శివకుమార్ దీక్షలను విరమింపజేశారు. సమస్యలపై డివైసిటిఎం, డిపిటిఒ అధికారుల హామీతో దీక్షలను తాత్కాలికంగా విరమించినట్లు తెలిపారు. డిపో కార్యదర్శి డి.శ్రీధర్ మాట్లాడుతూ ఉద్యమానికి సంఘీభావం తెలిపిన సిఐటియుకు కృతజ్ఞతలు తెలిపారు.

దీక్ష విరమించిన కార్మికులు

మార్కుల ట్యాంపరింగ్ ప్రొఫెసర్‌ను తొలగించాలి

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర పశువైద్య కళాశాలలో మార్కుల ట్యాంపరింగ్ సంఘటన దురదష్టకరమని, విద్యార్థుల భవిష్యత్తు పట్ల ఆందోళనకరమైన విషయమని అఖిలపక్ష విద్యార్థి సంఘాల నేతలు మంగళవారం డాక్టర్ వైయస్సార్ పరిపాలన భవనం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సంఘటనపై వర్సిటీ ఇన్‌చార్జ్ వీసీ, డీన్, రిజిస్ట్రార్ లకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, బీసీ విద్యార్థి సంఘం నేతలు రవి, నాగేశ్వరరావు మాట్లాడుతూ కళాశాల ఉన్నతాధికారులు ఇటువంటి అనైతిక, అసాంఘిక, క్రిమినల్ చర్యలకు పాల్పడిన ఆచార్యులను కాపాడడం వెనుక ఎవరి హస్తం ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. రిజల్ట్స్ వచ్చే ముందు ఒక అసోసియేట్ ప్రొఫెసర్ వెళ్లి భద్రత అధికారులను బెదిరించి మార్కుల టాంపరింగ్ చేయడం సిగ్గుచేటని అభివర్ణించారు. విద్యార్థులలో కుల,మత బేధాలను సష్టించి కులాల వారిగా, మతాల వారీగా ఆచార్యులు మార్కులు వేయడం దారుణమన్నారు. తక్షణమే టాంపరింగ్‌కు పాల్పడిన ప్రొఫెసర్‌ను విధుల నుంచి పూర్తిగా తొలగించాలని, పరీక్షల విభాగాన్ని ప్రక్షాళన చేసి పటిష్టంగా భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నేతలు అక్బర్, అశోక్, వినోద్, బీసీ విద్యార్థి సంఘం నేతలు విజయ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకష్ణ నాయుడు, ఏఐఎస్ఎఫ్ నాయకులు చంద్ర, జై భారత్ విద్యార్థి సంఘం నేతలు భార్గవ్, ఎస్టి సంఘం సురేష్ నాయక్, బాల, శివ, అబ్బాస్, వాసు పాల్గొన్నారు.

యూటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా..

జిజె రాజశేఖర్, ముత్యాలరెడ్డి



ప్రజాశక్తి - తిరుపతి టౌన్

యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా జిజె రాజశేఖర్, ముత్యాలరెడ్డిలు ఏకగ్రీవంగా మరోసారి ఎన్నికయ్యారు. తిరుపతి పెద్దకాపు లేఔట్‌లోని యుటిఎఫ్ తిరుపతి జిల్లా కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సమావేశాలు ఆది, సోమవారాల్లో జరిగాయి. ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి బత్తల లక్ష్మిరాజా, పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా జిజె రాజశేఖర్ (దొరవారిసత్రం), ప్రధాన కార్యదర్శిగా కె.ముత్యాలరెడ్డి (రేణిగుంట), గౌరవాధ్యక్షులుగా దండు రామచంద్రయ్య, సహాధ్యక్షులుగా ఎం.కుమారస్వామి (వెంకటగిరి), ఈ.గీతమ్మ (పుత్తూరు), కోశాధికారిగా కె.మోహన్‌బాబు (శ్రీకాళహస్తి), జిల్లా కార్యదర్శులుగా బండి మధుసూదన్‌రెడ్డి, ఎన్.శేఖర్, కె.ప్రభాకర్, జి.సుధీర్, ఐ.మస్తానయ్య, ఎ.హరిబాబు, సి.సురేష్, ఎ.పద్మజ, ఒ.విజయ్‌కుమార్, సి.వెంకటకృష్ణ, కె.ఆదినారాయణ, వై.విజయశ్రీ, టి.గోవర్ధన్‌రెడ్డి, ఎ.హేమాంబరధరరావు ఎన్నికయ్యారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం : ఈఈ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ వినియోగదారుల సమస్యలను పరిష్కరిస్తామని తిరుపతి టౌన్ విద్యుత్ డివిజన్ ఈఈ వి.చంద్రశేఖరరావు అన్నారు. సూపరింటెండెంట్ ఇంజనీర్ సురేంద్ర నాయుడు సూచనలతో మంగళవారం తిరుపతి డివిజన్ పరిధిలోని మాధవ్ నగర్ సబ్ స్టేషన్ లో వినియోగ దారులతో ఆయన సమావేశమయ్యారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఎటువంటి సమస్యలనైనా అధికారుల దష్టికి తీసుకొస్తే అక్కడికక్కడే పరిష్కరిస్తామని తెలిపారు.అవకాశన్ని స్వద్వినియోగం చేయనుకోవాలని కోరారు. డిప్యూటీ ఈఈ మునిప్రసాద్, ఏ ఈ ఈ మహబూబ్ బాషా, లైన్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం పాల్గొన్నారు.

గాలిగోపురం పరిశీలన

తిరుపతి సిటీ : చిన్నబజారువీధిలోని గాలి గోపుర మఠాన్ని ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. ఈఓ మునికష్ణ మూర్తి ఎమ్మెల్యేకి స్వాగతం పలికి మఠం ఆవరణలోని శ్రీకష్ణుని ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం మఠం ఆవరణను పరిశీలించారు. వర్షాకాలంలో భవనం లీకేజిల కారణంగా ఇబ్బందులు పడుతున్నట్లు ఈఓ ఎమ్మెల్యేకు వివరించారు. కోటి రూపాయలతో మఠంలో మరమ్మత్తులు చేయించాలన్న ప్రతిపాదనలు రెండేళ్ళుగా పెండింగ్ లో ఉన్నట్లు ఈఓ ఎమ్మెల్యేకి వివరించారు. క్రీస్తుశకం 1413 లో స్థాపించిన గాలిగోపుర మఠం చరిత్ర ఘనమైనదని ఎమ్మెల్యేచెప్పారు. జనసేన నాయకులు రాజారెడ్డి, ఆకేపాటి సుభాషిణి, ఆర్కాట్ కష్ణప్రసాద్ పాల్గొన్నారు.

అమిత్ షా తక్షణం రాజీనామా చేయాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

కేంద్ర హోంమంత్రి అమిత్ షా దళితుల ఆరాధ్య దైవమైన అంబేద్కర్ పై రాజ్యసభలో అవమానకర రీతిలో మాట్లాడటం దుర్మార్గమని, హోంమంత్రి పదవికి ఆయన అనర్హుడని, వెంటనే ఆ పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాలగురవం బాబు, నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్ కార్యక్రమం జరిగింది. తిరుచానూరు ఫ్లైఓవర్ బ్రిడ్జ్ వద్ద నుంచి ర్యాలీగా తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. బాల గురవం బాబు మాట్లాడుతూ దళితుల ఆరాధ్య దైవం అంబేద్కర్ అని చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో

తిరుపతిలో కాంగ్రెస్ ధర్నా

ఎదగడానికి రాజ్యాంగాన్ని రూపొందించిన మహోన్నతుడు అంబేద్కర్ అని కొనియాడారు. నేడు బిజెపి అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి సొంత రాజ్యాంగాన్ని అమలుకు ప్రయత్నించడం ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే సరైన గుణపాఠం చెబుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ వెంకటాచలపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ దామోదర్ రెడ్డి, గూడూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రామకష్ణ, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజ, ఎస్సీ విభాగం కన్వీనర్ బోయిన నరేంద్ర పాల్గొన్నారు.

నాయుడుపేటలో... వైసిపి నాయకులు ర్యాలీకి అనుమతి ఇవ్వాలని ఎస్ఐ డి.ఆదిలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే కరెంట్ ఛార్జీలను భారాన్ని మోపడం అన్యాయమన్నారు. శుక్రవారం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

పెంచలకోనకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఈ నెల 25న పెంచలకోనకు శ్రీకాళహస్తి ఆర్టిసి డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ బాలాజీ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీకాళహస్తి ఆర్టిసి డిపో నుంచి ఉదయం 5 గంటలకు, తిరుపతి నుంచి ఉదయం 6:30 గంటలకు, 10:30 గంటలకు బస్సులు పెంచలకోనకు బయలుదేరుతాయని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు.

హథీరాంజీ భూములపై విచారణ జరిపిస్తాం

ప్రజాశక్తి - తిరుపతి(మంగళం)

తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో ఉన్న హథీరాంజీ మఠం భూములను గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఇష్టారాజ్యంగా అన్యాక్రాంతం చేస్తూ దోచుకున్నారని, ఈ భూములపై సమగ్ర దర్యాప్తు జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని టిడిపి తిరుపతి పార్లమెంట్ డివిజన్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారుల తీరుపై విచారణ జరిపిస్తామని, భూముల అన్యాక్రాంతం వెనుక ఉన్న ఎంతటి వారినైనా చట్ట పరిధిలోకి తీసుకువస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలలో పేద, మధ్యతరగతి ప్రజలు ఇల్లు నిర్మించుకుని ఉంటే వాటిని రెగ్యులరైజ్ చేస్తామని, 22 ఏ జాబితాలో ఉన్న భూములను పరిశీలించి వాటికి తగిన పరిష్కారాలను ప్రభుత్వం చూపించడానికి సమయత్తం అవుతోందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు కరాటే చంద్ర, రవిశంకర్ యాదవ్, సుబ్బుయాదవ్, మనోహర్ ఆచారి, రాజేంద్ర, గంధం బాబు పాల్గొన్నారు.

'సంకల్ప'లో అందుబాటులోకి ఇపిఎస్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఈపీఎస్ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, ఎలక్ట్రో ఫిజియోలజిస్టు డాక్టర్ శ్రీరామ్ తెలిపారు. స్థానిక తుడా రోడ్డులోని సంకల్ప హాస్పిటల్ లో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈపీఎస్ అంటే ఎలక్ట్రో ఫిజియాలజీ స్టడీ. ఏపీ టెస్టు ద్వారా గుండె క్లిష్టమైన ఎలక్ట్రికల్ యాక్టివిటీ ఎలా ఉందో తెలుసుకోవచ్చన్నారు. కొంతమందిలో గుండె వేగంగా కొట్టుకోవడం, కొంతమందిలో అతి తక్కువ కొట్టుకోవడం జరుగుతుంది. ఇలాంటివారు సడన్ గా స్పృహ కోల్పోతుంటారు. అలాంటివారికి పార్ట్ ఆఫ్ ప్రాబ్లం ఫ్యూచర్ లో వస్తుందని రిస్క్ వాళ్లకి, కార్డియాక్ అబ్లేసెస్ అనే ట్రీట్మెంట్ అవసరం ఉన్న వాళ్ళకి ఈపి టెస్ట్ చేస్తారు. గుండెలో ఎలక్ట్రికల్ సిగ్నల్ సరిగా

పనిచేయకపోయినట్లయితే కార్డియాక్ అబ్లేసెస్ ద్వారా సరి చేస్తారని తెలిపారు. ఈ టెస్ట్ కోసం తిరుపతి పరిసర ప్రాంతాల వారు ఇప్పటివరకు హైదరాబాదు, బెంగళూరు, మద్రాస్ వంటి సిటీలకు వెళ్లేవారని, సంకల్ప ఆసుపత్రిలో దీనిని అందుబాటులోకి తెచ్చామన్నారు. సంకల్ప ఆసుపత్రిలో కార్డియాలజిస్ట్, ఎలక్ట్రో ఫిజియోలజిస్ట్ డాక్టర్ శ్రీరామ్ నిత్యం అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనంత్ నాగ్ పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఇ వృద్ధిపై శ్రీరామ్ ఫైనాన్స్ దృష్టి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

శ్రీరామ్ గ్రూప్‌లో ప్రతిష్టాత్మక కంపెనీగా ఉన్న శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గత ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో తన ఎంఎస్ఎంఈ లోన్ పోర్ట్‌ఫోలియోలో గణనీయమైన వద్ధిని నమోదు చేసినట్లు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కె శ్రీనివాస్ తెలిపారు. సెప్టెంబర్ 2024 నాటికి ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీరామ్ ఫైనాన్స్‌కి చెందిన అన్ని ఎం ఎస్ ఎం ఈ నిర్వహణ ఆస్తుల విలువ 4,907.89 కోట్లుగా ఉండగా, తెలంగాణాలో ఆ విలువ 4,666.20 కోట్లుగా ఉంది. కస్టమర్ సంతప్తి, కార్యాచరణ నైపుణ్యం, వ్యూహాత్మక భాగస్వామ్యాల మీద తమ దష్టి అనేది స్థిరమైన వద్ధి సాధించడానికి భారతదేశ ఆర్థిక అభివద్ధికి గణనీయంగా దోహదపడేలా చేస్తుందన్నారు.

రైతుల మోటారు స్టార్టర్లు చోరీ

ప్రజాశక్తి -ఏర్పేడు: మండలంలోని సదాశివపురంలో సోమవారం అర్ధ రాత్రి సమయంలో దాదాపు వంద మంది రైతుల మోటారు వైర్లు, స్టాటర్లు దొంగతనానికి గురయ్యాయని సదాశివపురం గ్రామ రైతులు తెలిపారు. ఇందులో అధికంగా 130 స్టాటర్లు అపహరణకు గురయ్యాయని వరి పంట వేసిన నెలకే ఇలా దొంగతనానికి గురైతే వరి పంటను ఎలా కాపాడుకోవాలని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే అప్పులు చేసి పంట వేశామని ఆ గ్రామ రైతులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు, పోలీసు సిబ్బంది దొంగలను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణాలు తనిఖీ

ప్రజాశక్తి -ఏర్పేడు: మండలంలో నర్సనేరి పంచాయతీలో మినీ గోకులం షెడ్డు నిర్మాణం చేపడుతున్న పని తీరును డ్వామా పీడీ సివి శ్రీనివాస్ ప్రసాద్ మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం జంగాలపల్లెలో నిర్మిస్తున్న సిసి రోడ్డును పరిశీలించి, సిమెంట్ రోడ్లకు ఇరువైపులా గ్రావెల్ మట్టితో షోల్డర్స్ ఏర్పాటు చేయాలని, రోడ్డు జంక్షన్ల వద్ద బెల్ట్ మౌత్, మలుపుల వద్ద వెడల్పుగా రోడ్డు వేయాలని, సిమెంట్ రోడ్డు క్రాస్ సెక్షన్ డ్రైనేజీ పైపులు, నీటి పైపులు, మురికి నీటి పైపులు సిమెంట్ రోడ్డు నిర్మించే క్రమంలో 4 ఇంచుల పైపులు వేసి ప్రతి 10 మీటర్లకు ఒక సిమెంట్ రోడ్డు వేయడం వల్ల భవిష్యత్లో రోడ్డు డ్యామేజ్ కానివ్వకుండా నివారించవచ్చునని తెలిపారు.

'ప్రగతి' క్రిస్మస్ కానుక పంపిణీ

పేదలకు నిత్యావసర సరుకులు అందిస్తున్న ప్రగతి సేవా సంస్థ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో పౌణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పౌణకా మల్లికార్జున రెడ్డి సంపూర్ణ సహకారం తో గూడూరు చర్చి వీధిలోని జియోపుర్ స్కూలు ఆవరణ లో క్రిస్మస్ పురస్కరించుకొని 15 క్రిస్టియన్ నిరుపేద కుటుంబాలకు ప్రగతి క్రిస్మస్ కానుక గా 18 రకాల సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ రోజు నిరుపేదలకు ప్రగతి సేవా సంస్థ ద్వారా పేదలు పండగ బాగా నిర్వహించుకోవాలనే ఉద్దేశంతో 18 రకాల సరుకులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీ యమహ సుబ్రహ్మణ్యం, ప్రగతి కుటుంబ సభ్యులు మెదవాసు సురేష్ రెడ్డి, పి శ్రీనివాసులు, పీడీ కమలమ్మ, గోల్డ్ షాప్ మల్లికార్జున, పై కృష్ణారెడ్డి, డిష్ నాగరాజు, పోలిరెడ్డి వెంకయ్య, సంధి మన ప్రసాద్, శ్యామ్, కృష్ణారెడ్డి, కోటా శ్రీనివాసులు నాగేంద్ర సతీష్ పాల్గొన్నారు.

ఎస్వీయూలో ఏపీ లాసెట్ - 2024 కు స్పాట్ అడ్మిషన్స్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రెండు సంవత్సరాల ఎల్ఎల్బి, ఐదు సంవత్సరాల బిఏఎల్ఎల్ బి కోర్సుల్లో చేరాలనుకున్న విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించనున్నట్లు ఎస్వీయు రిజిస్ట్రార్ ఆచార్య మాధవ భూపతి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ ప్రక్రియకు ఏపీ లాసెట్ - 2024 లో అర్హత సాధించిన విద్యార్థులు ఆ సెట్ ర్యాంక్ కార్డుతో పాటు సంబంధిత ఒరిజనల్ సర్టిఫికెట్లతో ఈ నెల 26వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్కు హాజరుకావాలని, ఈ స్పాట్ అడ్మిషన్లలో ప్రవేశం పొందిన వారికి ఫీజు రీయింబర్స్మెంటు సౌకర్యం ఉండదని డైరెక్టర్ ఆచార్య పూజ రమేష్ బాబు తెలిపారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్న శ్రీ చైతన్య స్కూలు విద్యార్థులు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: శ్రీ చైతన్య స్కూల్ ఐపిఎల్ బ్రాంచ్ బైరాగి పట్టెడ లో క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కుల మత భేదం లేకుండా అన్ని రకాల పండుగలు ముఖ్యమైనవని అని అందులో క్రిస్మస్ పండుగ చాలా ముఖ్యమైందని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అన్నపూర్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం సతీష్ విచ్చేసి క్రిస్మస్ ప్రాముఖ్యతను తెలిపారు. చిన్నపిల్లలు క్రిస్మస్ తాత వేషధారణను ధరించి అందరిని అలరించారు. క్రీస్తు పుట్టుకను నాటకం ద్వారా ప్రదర్శించి అందరి మనసులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రవిబాబు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయిని, విద్యార్థినివిద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గిరిజనులకు చీరల పంపిణీ

ప్రజాశక్తి -రేణిగుంట: సెమీ క్రిస్మస్ సందర్భంగా రేణిగుంట మండలం గురవరాజుపల్లి ఎస్టీ కాలనీ లోని గిరిజన మహిళలకు పద్మ మహిళ మండలి ప్రాజెక్ట్ ఆఫీసర్ జూలియన్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం గిరిజన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ గిరిజనులు చదువుతోనే సమాజంలో విలువను పొందుతారని, కాబట్టి పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి బాగా చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సుబ్బమ్మ, శీను, అంగన్వాడి కార్యకర్త ధరణి, నాగమ్మ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలోని మెట్ట ప్రాంతాలు, అభివృద్ధికి నోచుకోని వెనకబడిన ప్రాంతాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాలంటే సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల అఖిలపక్ష కన్వీనర్ నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో అఖిల పక్ష నాయకులతో కలిసి నారాయణ రెడ్డి మాట్లాడారు. రాయలసీమ ప్రాంతం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని ఇటీవల కడపలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి పలు తీర్మానాలను చేశామన్నారు. రాయలసీమ ప్రాంతం నుండి కృష్ణా జలాలు పోతున్నా వినియోగించుకోలేకపోతున్నామని, ప్రభుత్వాలు కూడా ప్రతిపాదిత సాగునీటి ప్రాజెక్టుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్టుల అంచనా వ్యయాలు పెంచాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ విలేకరుల సమావేశంలో అఖిల పక్షం నేతలు మాదాసి గోపాల్ రెడ్డి, ప్రసాదరావు, ఆంజనేయులు, రాజేంద్ర, మాధవరావు పాల్గొన్నారు.

మురుగునీటి సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) తిరుచానూరు గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపాలెం లే అవుట్ దీర్ఘకాలికంగా మురుగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, సంబంధిత పంచాయతీ కార్యదర్శికి చెప్పినా పట్టించుకోవడం లేదని విశ్రాంత లెక్చరర్ ఎన్. ఉదయచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మురుగు నీరు నిల్వ చేరి తాగునీటి పైపుల్లో వచ్చే నీటితో కలిసి ప్రజలకు సరఫరా అవుతోందని, తిరుపతి నగరం నుండి వచ్చే మురుగునీరు చేరి పెద్ద కుంటలుగా ఏర్పడిందన్నారు. గత 8 రోజులుగా చెత్తను శుభ్రం చేయడం లేదని, పందులు లే అవుట్ లో స్వైర విహారం చేస్తున్నాయని, ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మురుగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పోక్సో కేసు నిందితులకు పదేళ్ల జైలు, జరిమానా

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: పోక్సో కేసు నిందితులు ఆరుగురికి నెల్లూరు జిల్లా పోక్సో కోర్టు జడ్జి సిరిపిరెడ్డి సుమ పదేళ్ల జైలు, 20 వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పునిచ్చారు. సూళ్లూరుపేట టౌన్ సాయి నగర్ పరిధిలోని ఓ బాలికను ప్రేమి స్తున్నాడని, వివాహం చేసుకొంటానని మోస పూరిత మాటలతో ప్రలోభపెట్టి, ఆమెను కిడ్నాప్ చేసి హైదరాబాద్‌కు తీసుకెళ్లి ఏ 1 స్నేహితుడైన ఏ 8 బంధువుల అయిన, ఏ 6, ఏ 7 ఇంట్లో పెట్టి పెళ్లి అంటూ మోసపూరిత మాటలతో బాధితురాలిని లైంగికంగా దాడిచేసి, ఓ గదిలో బంధించి ఆమె తల్లిదండ్రులతో మాట్లాడకుండా చేశాడు. ఏ 1తో దాంపత్య జీవితాన్ని గడపాలని బెదిరించేవారని, లేకుంటే వారు ఆమెను చంపుతామని బెదిరించేవారు. అందుకు సహకరించిన అందరికీ జైలు శిక్ష . విధించారు. బాధితురాలి బంధువుల ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేసి నెల్లూరు పోక్సో కోర్టు జడ్జి ముందు ఆధారాలతో సహా ప్రవేశపెట్టారు. బాధితురాలిపై లైంగిక దాడి రుజువు కావడంతో నిందితులు మల్లవు భాను ప్రకాష్, మల్లవు వెంకటేశ్వర్లు, మార్కండేయులు, మల్లవు సుభాషిని, అక్కరక స్వాతి, అక్కరపాక రమేష్, రేవూరి మాలకొండయ్యలకు జడ్జి జైలు శిక్ష, జరిమానా విధించారు. ఈ కేసు దర్యాప్తు చేసి నిందితులను పట్టుకునేందుకు కృషి చేసిన పోలీసులను ఎస్పి సుబ్బరాయుడు అభినందించారు.

ఎర్రచందనం స్వాధీనం

ముగ్గురు స్మగ్లర్ల అరెస్ట్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి జిల్లా నాగలాపురం మండలం రెప్పాల తిప్ప సమీప అటవీ ప్రాంతంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడులను జరిపి 20 లక్షల విలువైన 69 ఎర్రచందనం దుంగలతో పాటు, ముగ్గురు ప్రధాన స్మగ్లర్లను, ఐదు గురు కూలీలను అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఇన్‌ఛార్జి తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. సోమవారం రాత్రి రెప్పాల తిప్ప అటవీ ప్రాంతంలో ఆకస్మిక దాడులు జరిపామన్నారు. అక్రమ రవాణా చేయడానికి సిద్ధంగా ఉంచిన 69 ఎర్రచందనం దుంగలను, కెవిబిపురంకు చెందిన సురేంద్ర, నాగలాపురంకు చెందిన మునివేలు, తమిళనాడు సేలం జిల్లాకు చెందిన మేస్త్రి సెల్వరాజ్ దొరైస్వామి అనే ముగ్గురు స్మగ్లర్లను, ఐదు మంది తమిళనాడుకు చెందిన కూలీలను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ అక్రమ రవాణా వెనుక ఉన్న ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేయడానికి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కేసు ఛేదనలో ప్రతిభ చూపిన ఎస్పీ శ్రీనివాస్, డీఎస్పీ ఎండి షరీఫ్, ఆర్ఐ చిరంజీవి, ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్, ఆర్ఎస్ఐ నరేష్, సిబ్బందిని ఇన్చార్జి సుబ్బరాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

సంక్షేమ హాస్టళ్లకు మహర్దశ

హాస్టళ్ల పరిశీలనలో ఎమ్మెల్యే

హాస్టల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి -నారాయణవనం: సత్యవేడు నియోజకవర్గంలోని 12 ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు మహర్దశ రానుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నా రు. సంక్షేమ శాఖ డిడి చెన్నయ్యతో కలిసి ఎమ్మెల్యే ఆదిమూలం నారాయణ వనం మండలం పాలమంగళం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్‌ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలోని 12 ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల మరమ్మతుకు రూ.1.03 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. నారాయణవనం మండలం పాలమంగళం హాస్టల్ కు రూ.7.70 లక్షలు మంజూరు అయిందని, ఆ నిధులతో చేపట్టనున్న పనుల వివరాలు అక్కడే ఉన్న హాస్టల్ వార్డెన్‌ను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని మిగిలిన 11 ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకూ మంజూరైన నిధులతో త్వరగా మరమ్మతు పనులు చేపట్టి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని పక్కనే ఉన్న డిడి చెన్నయ్యను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: సంక్షేమ శాఖ డిడి చెన్నయ్య తో కలిసి ఎమ్మెల్యే ఆదిమూలం పిచ్చాటూరు మండలం పిచ్చాటూరు, వెంగళత్తూరు ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ సత్యవేడు నియోజక వర్గంలోని 12 ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల మరమ్మ తుకు రూ.1.03 కోట్లు నిధులను ముఖ్యమంత్రి నిధులు విడుదల చేశారన్నారు. పిచ్చాటూరు మండలం పిచ్చాటూరు హాస్టల్‌కు రూ18.10 లక్షలు మంజూరు అయిందని, ఆ నిధులతో చేపట్టనున్న పనుల వివరాలను అక్కడే ఉన్న హాస్టల్ వార్డెన్‌ను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని మిగిలిన 11 ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలోనూ మంజూరైన నిధులతో త్వరగా మరమ్మతు పనులు చేపట్టి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని పక్కనే ఉన్న డిడి చెన్నయ్యను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మాజీ మార్కెటింగ్ ఛైర్మన్, క్లస్టర్ ఇన్‌ఛార్జి డి ఇలంగోవన్ రెడ్డి, పద్దు రాజు, ఆయ కట్టు ఛైర్మన్ డి రవి, చిన్న రాయల్, మనోహర్, శరవణ, ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగలాపురం: నాగలాపురం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో పెచ్చులూడిన భవనాలు, శిథిలావస్థలో ఉన్న గదులను వారు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిమూలం సాంఘిక సంక్షేమాధికారి చెన్నయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శిథిలావస్థలో ఉన్న భవనాలకు మరమ్మతులు చేయడానికి నిధులు మంజూరు చేసిందని , నాగలాపురం మండల ఎస్సీ బాలుర హాస్టళ్లకు ఎనిమిది లక్షల పదివేల రూపాయలు కేటాయించిందని సంబంధింత పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారికి, నాగలాపురం మండల టిడిపి నాయకులు శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీపీ మురళి, ఎస్ ఎం సురేష్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగ పెన్షనర్లకు ఐఆర్ ప్రకటించాలి: ఆపస్

మాట్లాడుతున్న ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలాజీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో అధికారంలోకి రాగానే ఐఆర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చిందని, ఆరు నెలలు గడిచినా ఇంతవరకు 12వ పిఆర్‌సికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోలేదని, సంక్రాంతి కానుకగా 30 శాతం ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలాజీ పేర్కొన్నారు. పుత్తూరులోని స్థానిక ప్రధాన ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాజు దొరస్వామి అధ్యక్షతన ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలాజీ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రావలసిన రూ.2,500 కోట్లు ఆర్థిక బకాయిలు విడుదలకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాజు దొరస్వామి మాట్లాడుతూ ఏకీకృత సర్వీసు రూల్స్ అమలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, జూనియర్ కాలేజీలలో 40 శాతం జూనియర్ లెక్చరర్లు ప్రమోషన్లు టీచర్లకు ఇవ్వాలని, హైస్కూల్ ప్లస్‌లను కొనసాగించి రెగ్యులర్ ప్రాతిపదికన ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు తేజో మూర్తి , శివకుమార్, క్రీడా కన్వీనర్ చెన్నకేశవులు, అకడమిక్ కన్వీనర్ శ్రీరాములు, జిల్లా కార్యదర్శి గజరాజన్, జిల్లా నాయకులు గురప్ప, కరణం గిరిబాబు, రాజేంద్రన్, తులసీరామ్, నాగరత్నం, మాధవి పాల్గొన్నారు.

భూముల పరిరక్షణకే ల్యాండ్ టైటిల్ రద్దు

- కబ్జా భూములు స్వాధీనం చేసుకుంటాం
- రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పులివర్తి నాని

మాట్లాడుతున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాశక్తి - రామచంద్రాపురం: రాష్ట్రంలోని పేద ప్రజల భూములను పరిరక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసిందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) అన్నారు. మంగళవారం మండలంలోని కుప్పం బాదూరులో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో కబ్జాకు గురైన పేద రైతులు ఫిర్యాదులు అందిస్తే రక్షిస్తామని తెలిపారు.సంక్షేమం, అభివృద్ధి, సుపరి పాలననే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం ప్రజల నుండి ఎమ్మెల్యే ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మొత్తం 60 వినతలు అందాయని తహశీల్దారు కే వెంకటరమణ తెలిపారు. ప్రతి ఒక్కరూ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, చేకూరి జనార్దన్ చౌదరి, మాజీ ఎంపీపీ కేశవులు నాయుడు, మాజీ సర్పంచ్ ధనంజయలు,, బండి విజయ్ కుమార్ రెడ్డి, కే నరసింహారెడ్డి, శేఖర్ నాయుడు, మధు, చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో ఇందిరమ్మ, ఆర్ఐ లక్ష్మీనారాయణ, ఏటీఎం గురుమూర్తి, ఏపీఓ హంస వేణి, ఎస్ఐ ఈ రామాంజనేయులు, వీఆర్వోలు రాజశేఖర్, శ్రీనివాసులు, వెంకట రమణ, సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎన్ బాలసుబ్రహ్మణ్యంకు అవార్డు

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతిలోని శ్రీ పద్మావతి స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన "సస్టైనబుల్ డెవలప్‌మెంట్: జెనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మల్టీడిసిప్లినరీ స్ట్రాటజీస్' అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సు, అవార్డుల కార్యక్రమంలో 'ఉత్తమ విద్యావేత్త 2024" అవార్డును శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలోని అధ్యాపకుడు డాక్టర్.ఎన్ .బాలసుబ్రహ్మణ్యం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆచార్యులు, పరిశోధకులు, అకడమీక్ కన్సల్టెంట్లు డాక్టర్ బాలుకు శుభాకాంక్షలు తెలిపారు.

మహిళా వర్సిటీలో నేషనల్ వర్క్‌షాప్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ర్యాంకింగ్, అక్రిడిటేషన్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల నేషనల్ వర్క్‌షాప్ "నేషనల్ ర్యాంకింగ్స్ 2025: కీలక మార్పులు సవాళ్ళు" అనే అంశంపై సావేరి సెమినార్ హాల్‌లో ఐ క్యూ ఏసీ డైరెక్టర్ ప్రో. పి. వెంకటకృష్ణ, ప్రొఫెసర్ టీ. త్రిపుర సుందరి ఆధ్వర్యంలో మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ వీసి ఆచార్య ఉమ మాట్లాడుతూ విశ్వవిద్యాలయమున నాణ్యమైన పరిశోధన ప్రచురణలు, పీర్ పర్సెప్షన్ స్థాయిని ఎలా పెంచుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

వరి, వేరుశనగలో సస్యరక్షణ చేపట్టాలి

మండల వ్యవసాయాధికారిణి ధనలక్ష్మి


పంట పొలాలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారిణి ధనలక్ష్మి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ప్రస్తుతం వరి, వేరుశనగలో సస్యరక్షణ, సరైన యాజమాన్య పద్ధతులు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి ధనలక్ష్మి రైతులకు సూచించారు. మంగళవారం తిప్పిరెడ్డిగారిపల్లి, జంగా వాండ్లపల్లి పంచాయతీల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. వరి, దోస, వేరుశనగ పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలిచ్చారు. పంట బీమా నమోదుపై అవగాహన కల్పించారు. వరి రైతులు ఎకరాకు రూ.630, మామిడి రైతులు ఎకరాకు రూ.1750, సిఎస్సి సెంటర్లలో డిసెంబరు 31లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వరి రైతులు నారు మడిలో రెండు కిలోల నత్రజనితో పాటు ఒక కిలో భాస్వరంతో కూడిన ఎరువును రెండు దఫాలుగా అందించాలని, జింకు లోపిస్తే రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ను ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. నారు తీసే నాటికి నాలుగు రోజుల ముందు ఒక గుంటకు 400 గ్రాముల కార్బోఫ్యూరాన్ గుళికలను ఇసుకతో కలిపి చల్లి పలుచగా నీరు కట్టాలని సూచించారు. వేరుశనగ రెండో తవ్వకంలో ఎకరాకు 200 కిలోల జిప్సం చల్లి తవ్వి మొక్కకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవాకేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: పిచ్చాటూరులో మంగళవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమానికి రాస్ కెవికె శాస్త్రవేత్త డీఎల్ శ్రీనివాసులు ముడియూరు హాజరయ్యారు. కెవికె తరపున వేరు శనగ, సూర్యకాంతి విత్తనం, నువ్వులు విత్తనం మేలైన రకాన్ని రైతులకి దత్తతకు తీసుకున్న గ్రామాలు ముడియూరు, అప్పం బట్టు, కరూర్‌కి 30వ తేదీ కరకంబాడి రాస్ కెవికె సరఫరా చేస్తుందని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన సత్యవేడు సహాయ వ్యవసాయ సంచాలకులు జే సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వరి వేరుశనగ, మినుములు సస్యరక్షణ ఎలా చేసు కోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పిచ్చాటూరు మండల వ్యవసాయ అధికారి సి సంజీవరెడ్డి రైతులకి త్వరలో ఫార్మర్ ఐడి వ్యవసాయ తరుపున ప్రతి రైతులకి ఆధార్ నెంబర్ లాగే రైతు ఐడి ఇస్తామన్నారు. ఈ ఐడి తీసుకున్న వాళ్లకి మాత్రమే ఎరువులు, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవను ప్రభుత్వం అమలు చేసి సబ్సిడీ ఇస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే సభ : విద్యుత్ డీఈ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో వున్న పరమేశ్వర మంగళం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని.వినియోగదారులు సమస్యలు పరిష్కారం కోసమే కమిటీ సభలు నిర్వహిస్తున్నట్లు డి ఈ ఆపరేషన్ దేవ ఆశీర్వాదం, టెక్నికల్ ఈ ఈ వాసవి లత ఏడి ఈ శంకరయ్య, ఏ ఈ రవి కుమార్ ,లు, తెలిపారు. మంగళవారం సబ్ స్టేషన్ ల పరిధిలో సబ్ స్టేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్ వినియోగదారులు వారి సమస్యలు చర్చించారు. ఈ సభలో విధ్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ సోలార్ విద్యుత్ గురించి వినియోగదారులు, రైతులకు తెలిపారు. ఈ సభ లో పలువురు రైతులు వ్యవసాయంకు పగటి పూట విద్యుత్ సరఫరా చేయాలని,కొత్త విద్యుత్ స్తంభాలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది,వినియోగదారులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి రూ.2.55 లక్షల మంజూరు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మండలంలోని కొత్త కండ్రిగ నుండి కొత్తనెన్నూరు వరకు గుండోడుకనం రోడ్డు నిర్మాణానికి రూ.రెండు కోట్ల 55 లక్షల రూపాయలను మంజూరు చేయించానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. మంగళవారం తాటిమాకుల కండ్రిగ గ్రామం వద్ద గ్రామస్తులతో కలిసి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తున్నామని అందులో భాగంగానే గుండోడు కనం రోడ్డు నిర్మాణం పనులు త్వరలో చేస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా తాటిమకుల కండ్రిక గ్రామస్తులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం తిరుమలరెడ్డి, కోరా హరి ప్రసాద్, ఎల్ సురేందర్ నాయుడు, దినేష్ చౌదరి, లెక్కల మహేష్ నాయుడు, కే నరసింహారెడ్డి, బాదూరు ధనుంజయలు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిరంజీవి, రవికుమార్, హరి, రామిరెడ్డి. బాదురు కోటేశ్వర్ రెడ్డి, స్థానిక రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు మున్సిపాల్టీ పరిధిలోని మిట్టపల్లూరుకు చెందిన మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు గోవింద్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మిట్ట పల్లూరుకు చేరుకొని గోవిందరెడ్డి మృత దేహానికి పూల మాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. టిడిపి అండగా వుంటుందని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఆయన వెంట చిత్తూరు పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగం రెడ్డి, పుత్తూరు మాజీ మున్సిపల్ చైర్మన్ బిసిఆర్ యుగంధర్, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: హెల్మెట్, ట్రాఫిక్ నిబంధనలపై ఎస్పి సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పాఠశాల, కాలేజీలో విద్యార్థులకు పోలీసులు మంగళవారం అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు సమావేశాలు ఏర్పాటు చేసినా పోలీస్ అధికారులు విద్యార్థులకు హెల్మెట్, ఫ్రిక్ ట్రాఫిక్ నిబంధన పాటించడం వల్ల కలిగే లాభాలు, పాటించకపోవడం వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు.

హెల్మెట్ ఎందుకు ధరించాలి?

హెల్మెట్‌లు తలకు గాయం అయ్యే ప్రమాదాన్ని , మరణాన్ని తగ్గిస్తాయి. తల గాయం మీ విద్య, వృత్తి , వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. దానివల్ల మి భవిష్యత్తు అంధకారంలో పడుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

ఆటోను ఢీకొన్న కారు

ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -ఏర్పేడు: మండలంలోని దుర్గి పేరి వద్ద ఆటోను కారు ఢీ కొన్న ప్రమాదంలో ఓ ప్రయాణికుడు మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు క్రిష్ణంపల్లెకు చెందిన గెరటారెడ్డి, దుర్గిపేరికి చెందిన గాది శ్రీనివాసులు రెడ్డి, కొండారెడ్డిలు ఆటోలో ప్రయాణిస్తుండగా కారు అతి వేగంగా వచ్చి ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న వారు తీవ్రంగా గాయపడ్డారు. 108 వాహనం రావడం ఆలస్యం కావడంతో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆటోలో రుయాకు తరలించారు. కొండారెడ్డి పరిస్థితి విషమంగా వుండడంతో మెరుగైన వైద్యం నిమిత్తం ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి పూర్తిగా విషమించడంతో స్విమ్స్‌కు తీసుకెళుతుండగా కొండారెడ్డి మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీ.. మహిళ మృతి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : కారు ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. తమిళనాడుకు చెందిన వారు తిరుమల దర్శనానంతరం తిరుగుప పయనమయ్యారు. పరమేశ్వర మంగళం వద్ద ఆది ఆంధ్రవాడకు చెందిన శాంతమ్మ (60) రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళుతున్న సమయంలో వేగంగా వెళుతున్న టిఎన్66క్యూ9263 నెంబర్ గల కారు ఢీకొంది. దీంతో శాంతమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడ్డ వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఈ నెల 22న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వృద్ధుడు వేణురెడ్డి(72) చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. తొట్టంబేడు మండలం చిట్టత్తూరు గ్రామానికి చెందిన నేరేడాకుల వేణురెడ్డి ప్రభుత్వ పురుషుల డిగ్రీ కాలేజీ వద్ద శ్రీకాళహస్తి–పిచ్చాటూరు రోడ్డును దాటుతుండగా ఎన్టీఆర్ నగర్ కి చెందిన అబ్దుల్ ఖాదర్ ద్విచక్ర వాహనంపై పిచ్చాటూరు వైపు వెళుతూ అదుపుతప్పి ఢీకొన్నాడు. ఈ ఘటనలో వేణురెడ్డి తీవ్రంగా గాయపడడంతో చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించారు. అక్కడ ఆయన చికిత్స పొందుతూ మృతి చెందాడు.

రేషన్ బియ్యం పట్టివేత

వాహనం, మూడున్నర టన్నుల బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి- సత్యవేడు: అక్రమంగా తరలుతున్న రేషన్ బియ్యాన్ని , వాహనంతో సహా స్వాధీనం చేసుకున్నట్లు శ్రీసిటీ పోలీసులు తెలిపారు. తిరుపతి జిల్లా సత్యవేడు మండలం పెద్దఈటిపాకం గ్రామానికి సమీపంలో మినీటెంపోలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారని అందిన ముందస్తు సమాచారం మేరకు శ్రీసిటీ పోలీసులు నిఘా వేసి మూడున్నర టన్నుల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. శ్రీసిటీ డీఎస్పీ పైడేశ్వరరావు సూచనల మేరకు సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎస్సై హరిప్రసాద్ పోలీస్ బృందం మంగళవారం తెల్లవారుజామున సత్యవేడు –వరదయ్యపాలెం మెయిన్ రోడ్లో పెద్దఈటిపాకం వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో పోలీసులు మినీ టెంపోవ్యాన్ ఆపి తనిఖీ చేయగా అందులో రేషన్ బియ్యం బయటపడింది. బియ్యం తరలింపునకు సంబంధించి రికార్డులు లేకపోవడంతో మినీవ్యానుతో సహా రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి పెద్దఈటిపాకం గ్రామానికి చెందిన ఒకరిని అదుపులోకి తీసుకున్నారు.స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం,మినీ టెంపో వ్యాన్‌ను శ్రీసిటీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. టెంపో వ్యానులో మూడున్నర టన్నులకు సంబంధించి 77 బస్తాల రేషన్ బియ్యం ఉన్నట్టు ఈ సందర్భంగా ఎస్సై హరిప్రసాద్ పేర్కొన్నారు. ఇప్పటికే ఒకరిని అదుపులోకి తీసుకున్నామని, పరారీలో వున్న ముగ్గురిని త్వరలోనే పట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. రేషన్ బియ్యాన్ని సంబంధిత రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ హరిప్రసాద్ చెప్పారు. ఇటీవల కొల్లడం గ్రామంలో అక్రమంగా దాచి ఉంచిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని సంబంధిత నిందితులను అరెస్టు చేయడంతో పాటు కోర్టులో హాజరపరిచి రిమాండుకు తరలించారు.

వినియోగదారుల అవగాహన సదస్సు

ప్రజాశక్తి -పుత్తూరు టౌన్ : వినియోగదారులు తమకు ప్రభుత్వాలు కల్పించే చట్టాలను తెలుసుకోవడం వల్ల తమ హక్కులను కాపాడుకోవడం అత్యవసరమని ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి పేర్కొన్నారు. పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం, కన్స్యూమర్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో వినియోగదారుల దినోత్సవ సభను మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల అవసరాన్ని గుర్తించి చట్టాలను రూపొందించిందని వినియోగదారులు చెల్లించే డబ్బుకు తగిన వస్తువులు కొనుగోలు చేసే హక్కు ఉందని తెలిపారు. విద్యార్థులు, వినియోగదారుల హక్కుల పట్ల చైతన్యం కలిగి ఉండడం ద్వారా డబ్బును ఆదా చేయవచ్చని సూచించారు. ఈ సభలో కామర్స్ శాఖ విభాగాధిపతి డాక్టర్ ఏ దేవకి, డాక్టర్ వి వాసవి, డాక్టర్ జి తిరుమలయ్య, డాక్టర్ జి గంగయ్య , లక్ష్మీబాయి, జ్యోతి, నాగరాజా అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ముఖ్య అతిథులు

క్యాంపస్ : జాతీయ వినియోగ దారుల హక్కుల వారోత్సవాలు సందర్భంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలో ఎన్ఎస్ఎస్ 14,15 యూనిట్స్ ఆధ్వర్యంలో జిల్లా వినియోగ దారుల కమిషన్, జిల్లా వినియోగదారుల పరిరక్షణా కౌన్సిల్ తిరుపతి, పరివర్తన సర్వీస్ సంస్థలతో కలిసి' జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరుపతి జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షురాలు టి స్నేహలత మాట్లాడుతూ వినియోగదారులు వస్తువులు కొనుగోలు విషయంలో ఎదురయ్యే సమస్యలను వినియోగదారుల కమిషన్ లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యులు, రిటైర్డ్ న్యాయమూర్తి ఎన్ శశిధర్ రెడ్డి సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ గురించి సిసిపిఏ గురించి వివరించారు. జిల్లా కమిషన్, రాష్ట్ర కమిషన్, నేషనల్ కమిషన్ ఈ మూడు స్థాయిల్లో వినియోగదారుడు తమ నష్టానికి ఫిర్యాదు చెయ్యవచ్చన్నారు. మిస్ లీడింగ్ అడ్వరువైజ్‌మెంటు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అమరనాథ, ప్రోగ్రామ్ అధికారులు వజీ హాభాను, డాక్టరు యువశ్రీ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య విద్యావతి, ఆచార్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింట్ యం.ఎ.కుమార్ గారి భార్య టి.కె.రేవతి గారికి రిజిష్టర్డ్ శెటిల్‌మెంట్ పత్రం డాక్యుమెంట్ నెం.1724/2017 ద్వారా పొందియున్నారు. సదరు విక్రయదస్తావేజు యొక్క మూలధార పత్రము విక్రయ దస్తావేజులు తేది:28.10.1989, డాక్యుమెంట్ నెం. 1745/1989 మరియు తేది: 25.10.1993 డాక్యుమెంట్ నెం.1461/1993ను తీసుకొని తేది: 07.12.2014 జిరాక్స్ సెంటర్, పుత్తూరు వద్ద దారిపోయినది. సదరు విషయమై పుత్తూరు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా వారు తేది: 13.12.2024ను నాన్-ట్రేసబుల్ సర్టిఫికెట్‌ను జారీ చేసి యున్నారు. సదరు పత్రములు ఎవ్వరికైనా దొరికిన యెడల క్రింది అడ్రసుకు చేర్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును. మరియు ఏవైనా అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 3 రోజులలోపు వ్రాతపూర్వకంగా తెలియజేయగలరు. అనంతరం వచ్చు అభ్యంతరములు ఆక్షేపణలు పరిశీలించబడవు.

షెడ్యూలు:-పుత్తూరు సబ్ డి., పుత్తూరు టౌన్, కాపువీధి పుత్తూరు సర్వేనెం.140-4 ఇందులో జాగా తూర్పు: వీధి, పడమర: కాలువ, ఉత్తరం:సెల్వంగారి జాగా దక్షిణం: డి.ఎస్.షణ్ముగం గారి ఇల్లు ఈ మధ్య ప్లాటు నెం.23లో పార్ట్, ప్లాటు నెం.24, కొలతలు: తూర్పు- పడమర: 45అ. ఉత్తరం – దక్షిణం: 40అ. అంతు 200 చ.గజములు.

ఎ.సురేష్, అడ్వకేట్, 19-42-ఎస్8-620, రాజారెడ్డి కాలనీ, ఎస్టీవీ నగర్, తిరుపతి, సెల్: 9246997297

క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

విద్యతో పాటు క్రీడా శక్తిని పెంపొందించుకోవాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -రామచంద్రపురం: ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని, క్రీడలు మానసిక ఉల్లాసం, మనో వికాసానికి తోడ్పాటు నిస్తాయని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) అన్నారు. మంగళవారం తిరుపతి రూరల్ మండలం కాలూరు సమీపంలోని నారాయణ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్ పేరుతో నిర్వహించిన క్రీడల పోటీల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్యాప్ చైర్మన్ రవి నాయుడులు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల మక్కువ చూపాలని, తద్వారా ప్రభుత్వ ఉద్యోగాలలో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ కింద ఉద్యోగం పొందవచ్చునారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడల అభివృద్ధికి తోడ్పాటు ఇస్తామన్నారు. ఇండియన్ హాకి టామ్ గోల్డ్ కీపర్ ఇటిమార్పు రజనీ మాట్లాడుత్తూ క్రీడలు పాఠశాలలలో నిర్వహించడం వల్ల విద్యార్థులలో నైతిక బలం, ఆరోగ్య అభివృద్ధి, పిల్లలలో ఐకమత్యం, దేశభక్తి వంటి గుణాలు పెంపొందు తాయన్నారు. నారాయణ పాఠశాలల కార్యనిర్వహణాధి కారి కొండల రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటల పట్ల, క్రీడల పట్ల ఆశక్తిని పెంచుకోవాలని, క్రీడలు ఆడడం వలన ఆరోగ్యంగాను, మానసికంగానం. ధృడంగా ఉండగలరని వివరించారు. ఈ క్రీడల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నారాయణ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థినివిద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎజియంలు ఎ శ్రీనివాసులు, రవీంద్ర ఫణికుమార్, ఆర్ఐ, సురేష్ ప్రిన్సిపాల్స్ గుప్తా , ప్రసాద్, అకడమిక్ కోఆర్డినేటర్లు ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణ పోలీసుల విధి

- వాణిజ్య సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి - సేఫ్ నగరంగా తిరుపతి - ఎస్పీ సుబ్బారాయుడు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : శాంతి భద్రతల పరిరక్షణ పోలీసుల విధి అని, ప్రతి వాణిజ్య సముద్రంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు వ్యాపారవేత్తలకు సూచించారు. తిరుపతిలో దుకాణ, యాజమాన్యం, వాణిజ్య సముదాయాలు, వ్యాపారస్తులు, పోలీసుల మధ్య అవగాహన సదస్సును జిల్లా ఎస్ పి రామ తులసి కళ్యాణ మండపంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. ప్రస్తుతం సమాజంలో దొంగతనాలు, సైబర్ నేరాలు రకరకాలుగా కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను నేరగాళ్లు అవలంబించుకొని నేరాలు చేస్తున్నారని వీటికి అడ్డుకట్ట వేయడానికి పోలీస్ శాఖ ఎన్నో రకాలుగా చర్యలను తీసుకుంటోందన్నారు. కానీ ప్రజల నుండి సహకారంతో వీటిని అరికట్టాల్సిన అవసరం వుందన్నారు. అందులో భాగంగా తిరుపతి నగరంలోని దుకాణదారులు, వాణిజ్య సముదాయాలు, వివిధ రకాల వ్యాపారస్తులతో మంగళవారం ఈ సమావేశం ఏర్పాటు చేశారు. తిరుపతి నగరాన్ని సేఫ్ సిటీ గా ఉంచడం ప్రథమ కర్తవ్యంగా ప్రభుత్వం భావిస్తోందని, ప్రజలు వినియోగదారుల భద్రత చాలా ముఖ్యం కావడంతో, దుకాణ యాజమాన్యం, వాణిజ్య సముదాయాల వారు విధిగా. షాప్‌ల ముందు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీని వల్ల ఎన్నో రకాలుగా ఉపయోగాలు వున్నాయన్నారు. దొంగతనాలు, వేరే అత్యంత సున్నితమైన ఘటనలు జరిగినప్పుడు ఈ సీసీ కెమెరాలు వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సీసీ కెమెరాలలో నెలరోజుల పాటు డేటా కూడా భద్రంగా ఉంటుందని, దీనివల్ల ఏదైనా ఘటన జరిగినప్పుడు సులభంగా దర్యాప్తు చేయటానికి దొంగలను, నిందితులను పట్టుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. దుకాణ సముదాయాల వద్ద పార్కింగ్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని ఒక సెక్యూరిటీ గార్డును కూడా నియమించుకోవాలని, లేదా ఐదు, ఆరు దుకాణదారులు కలిసి ఒక సెక్యూరిటీ గార్డును నియమించుకో వచ్చన్నారు. తిరుపతి భద్రత గల నగరంగా చేయడానికి మీ వంతు సహకారం అందించాలని, కచ్చితంగా మా వైపు నుండి ఏ సమస్య ఉత్పన్నం కాదని, దీనికి సానుకూలంగా స్పందించి శాంతి భద్రతల విషయంలో సహకారం అందించాలని,ప్రజా భద్రతను పెంపొందించడానికి, నేరాలను నిరోధించడానికి సహకరించాలన్నారు. పోలీస్ శాఖ కొనసాగుతున్న ప్రయత్నాలలో భాగంగా, మీ ప్రాంగణంలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కెమెరాలు నేర కార్యకలాపాలను అరికట్టడంలో, పరిశోధనలకు సహాయం చేయడంలో, మీ వ్యాపారం, వినియోగ దారుల మొత్తం భద్రతను నిర్ధారించడంలో కీలకమైన సాధనంగా పనిచేస్తాయి అని అన్నారు. సీసీటీవీ కెమెరాలను ఇన్‌స్టాల్ చేయడం గురించి మీకు ఏవైనా ప్రశ్నలు లేదా ఆందోళనలు ఉంటే, దయచేసి స్థానిక పోలీస్ స్టేషన్‌ని సంప్రదించాలి, పోలీస్ సమాచారం కోసం 112/80999 99977 నెంబర్లను సంప్రదించాలని జిల్లా ఎస్పి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి డీఎస్పీ వెంకటనారాయణ, సీఐలు రామకిషోర్ అలిపిరి, రామకృష్ణ ఈస్ట్, మోహన్ రాజు, ప్రసిడెంట్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, వాసుదేవన్, సెక్రటరీ, ఛాంబర్ ఆఫ్ కామర్స్, అయ్యప్ప, కోశాధికారి, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఆర్ ఎస్ రామి రెడ్డి, వస్త్ర వ్యాపారుల సంఘం వారు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు కులమతాలకు అతీతం

ప్రజాశక్తి- రామచంద్రపురం (చంద్రగిరి): క్రీస్తు బోధనలు కులమతాలకు అతీతంగా ఆచరింపదగినవని బ్లూమింగ్ బడ్స్ పాఠశాల కరస్పాండెంట్ జితేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. చంద్రగిరి పట్టణం కొత్తపేటలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో మంగళవారం క్రిస్మస్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా ఉత్సాహంగా సంబరాలలో పాల్గొన్నారు. పాఠశాలలోని ప్రీప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు క్రిస్మస్ శాంట క్లాజ్ క్యాప్‌ని వారే స్వయంగా తయారు చేసుకుని ధరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. శాంట క్లాజ్ వచ్చి పిల్లలతో మమేకమై నృత్యాలతో ఆట వాడి పాటలు పాడి విద్యార్థులను ఉత్తేజపరిచారు. అనంతరం కరస్పాండెంట్ బి.హితేంద్రనాత్ రెడ్డి మాట్లాడుతూ "క్రిస్మస్ పండుగ ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రపంచంలోని క్రైస్తవులందరూ ఎంతో భక్తి శ్రద్ధలలో జరుపుకుంటారని, ఏసు క్రీస్తు చేసిన బోధనలలో జీవిత యదార్థాలు దాగి ఉన్నాయన్నారు. బ్లూమింగ్ బడ్స్ పాఠశాల కులమతాలకు అతీతంగా అన్ని పండుగలను జరుపుతూ అందులోని అంతరార్థాన్ని పిల్లలకు వివరించి రాబోయే తరాలకు సంస్కృతి, సంప్రదాయాలప ఆసక్తిని ఇమిడింప చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

టీడీపీతోనే బీసీలకు రాజ్యాధికారం

రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి): బీసీలకు రాజ్యాధికారం టిడిప్టితోనే సాఫల్యం అయిందని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం వెల్లడించారు. చంద్రగిరిలోని రహదారులు భవనాల శాఖ అతిథి గృహంలో మంగళవారం స్థానిక నాయీ బ్రాహ్మణులతో ఆయన సమావేశం అయ్యారు. రుద్రకోటి సదాశివాన్ని నాయీ బ్రాహ్మణ నాయకులు ఘనంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి కోసం టిడిపి జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్రంలో బీసీల ఆర్థిక, సామాజిక అభ్యున్నతి కోసం బడ్జెట్లో 39 వేల కోట్లు కేటాయించిందన్నారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు బీసీల అభివృద్ధికి దేశంలోనే మొట్టమొదటిసారిగా ఫెడరేషన్లు ఏర్పాటు చేశారని తెలిపారు. వీటిని మరింతగా అభివృద్ధి చేయడానికి చంద్రబాబు కార్పొరేషన్లు ఏర్పాటుచేసి బీసీలకు ఆర్థిక చేయూత అందించడానికి చర్యలు చేపట్టారని గుర్తు చేశారు.వైసిపి ప్రభుత్వం బీసీలకు మేలు చేస్తానని చెబుతూనే కార్పొరేషన్లను పెట్టి వాటికి కేటాయించిన నిధులను కూడా నవరత్నాలకు మళ్లించేసిందని ఆవేదన వ్యక్తంచేశారు.గత ప్రభుత్వం 56 కార్పొరేషన్లను ఏర్పటు చేసి నిధులు ఇవ్వకుండా బీసీలను దగా చేసిందని మండిపడ్డారు.చివరికి టిడిపి ప్రభుత్వం పెట్టిన సంక్షేమ పథకాలను సైతం అమలు చేయకుండా అడ్డుపడిందని తెలిపారు. చంద్రబాబు ఆధ్వర్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం వెంటనే రాష్ట్రంలోని దేవాలయాలలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు 15వేల రూపాయలు వుండిన వేతనాన్ని 25 వేలకు పెంచారని, ప్రతి దేవాలయ పాలకమండలలో నాయి బ్రాహ్మణులకు ఒకరికి స్థానం కల్పిస్తామని చెప్పడం జరిగిందన్నారు. అంతే కాకుండా బీసీ రక్షణ చట్టాన్ని మరింత పగడ్బందీగా అమలు చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టారని తెలిపారు. బీసీ విద్యార్థుల కోసం జిల్లా కేంద్రాల్లో డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేశారని, విజయవాడలోని గొల్లపూడి లో ఐఏఎస్ స్టడీ సెంటర్ ను ప్రారంభించారని ఆయన చెప్పారు. త్వరలో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టారని చెప్పారు. పార్టీని నమ్ముకున్న బీసీలకు ఉన్నత పదవులు కేటాయిస్తూ రాజకీయంగా కూడా అభివృద్ధి చెందడానికి దోహదం చేస్తున్నారని ఆయన వివరించారు. ఇప్పటికే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఒకపక్క ప్రజా సంక్షేమం, మరోపక్క రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి బాటలు వేస్తున్నారని ఇది విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు కే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు జయచంద్ర, సీఎం లోకనాథం,ఎం మణి, ఏ ప్రభాకర్, యు సుధాకర్, ఎం బలరామయ్య, ఎం త్యాగరాజు, ఎం రేవంత్, సి పురుషోత్తం, యోగానంద్ పాల్గొన్నారు.



కొత్త ఏడాదికి నూతన వెలుగులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కొత్త ఏడాదిలో బోనుపల్లి పంచాయతీకి నూతన వెలుగులు వచ్చేలా విద్యుద్దీపాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ పంచాయతీ ఎంపీటీసీ గాలి రవీంద్రనాయుడు, సర్పంచ్ వెలుగు సిద్దయ్య తెలిపారు. తొట్టంబేడు మండలంలోని బోనుపల్లి పంచాయతీలో గత మూడు రోజులుగా వీధుల్లో విద్యుద్దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. పంచాయతీ నిధులు సుమారు రూ.1.50 లక్షల వ్యయంతో ఈ పనులు చేపడుతున్నట్లు ఎంపీటీసీ, సర్పంచ్ తెలిపారు. కొత్త ఏడాదితో పాటు సంక్రాంతి పర్వదినానన్ని పురస్కరించుకుని పంచాయతీలో నూతన వెలుగులు నింపడం ఆనందంగా ఉందని వారిరువురు హర్షం వ్యక్తం చేశారు.